# సారెక్కడ?



కార్యాలయం పని వేళల్లో ఖాళీగా కనిపిస్తున్న ఈ కుర్చీ ఎవరిదో కాదు.. మున్సిపల్ పరిధిలో సిబ్బంది జీతాలు మొదలు.. అభివృద్ధి పనులకు బిల్లుల మంజూరు వరకూ కీలక బాధ్యతలు చూడాల్సిన సబ్‌ట్రెజరీ అధికారిది. ఈ కార్యాలయం ఎక్కడో కాదు సాక్షాత్తూ ముఖ్యమంత్రి ఇలాకాలోనే ఉంది. అయితే ఏంటట అనుకున్నారో ఏమో ఈ సారు.. తరచుగా కార్యాలయానికి డుమ్మా కొడుతూనే ఉంటారు. యథా రాజా తథా ప్రజా అన్నట్టుగా సిబ్బంది కూడా ఆయన బాటలోనే నడుస్తున్నారు. కార్యాలయంలో వారి దర్శనం దొరికింది అంటే మహద్భాగ్యమే అంటున్నారు స్థానికులు. ఐదో తారీకు వచ్చినా మున్సిపల్ సిబ్బందికి జీతాలు రాకపోవటానికి సదరు ట్రెజరీ అధికారి బాధ్యతా రాహిత్యమే అని మున్సిపాల్టీ వర్గాలు ఆరోపణల వర్షం కురిపిస్తున్నాయి. ఈ విషయం అడుగుదామని ట్రెజరీ ఆఫీసుకు గురువారం మధ్యాహ్నం 1 గంట సమయంలో వెళ్లగా సారు ఇంకా రాలేదనే సమాధానం రావడంతో మున్సిపల్ సిబ్బంది అవాక్కయ్యారు. ఎస్టీవో తీరుపై ఉపాధ్యాయ వర్గాలూ ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి.

– ప్రభాతవార్త, కొడంగల్



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త



మున్సిపల్స్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో మేడ్చల్ డిసిసి అధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్

## 10వేల సంతకాల సేకరణ

### ఈ నెల 8నాటికి పూర్తి చేయాలి - ఓటు చోరీపై ఉధృతంగా ఉద్యమం

### డిసిసి అధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్ ఆదేశం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 4, ప్రభాతవార్త :** పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్‌గాంధీ పిలుపు మేరకు ఓటు చోరీపై ఉద్యమాన్ని ఉధృతంగా నిర్వహించాలని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. గురువారం మేడ్చల్ జిల్లాలోని మున్సిపల్స్, కార్పొరేషన్లు, మండలాలు కాంగ్రెస్ పార్టీల అధ్యక్షులకు ఓటు చోరీపై ఉద్యమాన్ని ఉధృతం చేయటానికి వారికి సమావేశం నిర్వహించి విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ మాట్లాడుతూ డిసెంబరు 8నాటికి ప్రతి మండలంలో ఓటు చోరీపై 10వేలకు తగ్గకుండ ప్రజల నుంచి సంతకాల సేకరణ చేయాలని సూచించారు.

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారు ఎంపిక ఇందిరమ్మ వార్డు కమిటీలదే అని వజ్రేశ్‌యాదవ్ స్పష్టం చేశారు. ఇందిరమ్మ కమిటీ వారు ప్రతి వార్డులో పర్యటించి అర్హులైన వారిని ఎంపిక చేయాలన్నారు. అనంతరం గ్రేటర్‌లో విలీనమైన స్థానిక సంస్థల వార్డుల విభజన ప్రక్రియ జనవరిలో పూర్తి అవుతుందని, దానికి అనుగుణంగ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయా వార్డులలో పార్టీ బలోపేతం కోసం పనిచేయాలని ఆయన సూచించారు.

ఈ సమావేశంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బి.నర్సింలు యాదవ్, జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి, బి.బ్లాక్ అధ్యక్షులు వి.మహేశ్‌గౌడ్, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలోని వివిధ మండలాల, వివిధ మున్సిపాల్టీల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్, తుంగతుర్తి రవి, కర్ర రాజేశ్, శ్రీకాంత్‌యాదవ్, రామారావు, శ్రీనివాస్‌రెడ్డి, రమణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ముత్యాలు యాదవ్, కృష్ణయాదవ్, డి.వెంకటేశ, తుంకి రమేశ్, విఘ్నేశ్వర్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు వైఎస్ గౌడ్, పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డేగ కన్ను

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** గ్రామపంచాయతీ ఎన్నికలను పగడ్బందీగా నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. గతంలో మాదిరిగా కాకుండా పోలింగ్ రోజున అధికారులు డేగకళ్లతో సునిశితంగా పరిశీలించనున్నారు.

- ప్రతి అంశంపైనా నిశిత పరిశీలన
- ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు నివేదిక
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రధానంగా ఫోకస్
- వెబ్ క్యాస్టింగ్, పోలింగ్ అధికారి విధుల తీరుపై నిఘా
- 594 జిపిలకు 98 మంది నియామకం




### పంచాయతీ ఎన్నికల్లో కీలకంగా మైక్రో అబ్జర్వర్లు

ఇందుకోసం మైక్రో అబ్జర్వర్లను నియమించింది. జిల్లాలో ఎన్నికలు జరుగుతున్న 594 గ్రామపంచాయతీలకు 98 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించారు. ప్రతి అంశాన్ని పరిశీలించి ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు సమాచారం చేరవేయడం వారి బాధ్యత. ఈ మేరకు జిల్లా కేంద్రంలో గురువారం వారికి శిక్షణ ఇచ్చారు. ఎన్నికల నియమావళి ప్రకారం ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించాలి. వికారాబాద్, కొడంగల్, తాండూరు, పరిగి నియోజకవర్గాల పరిధిలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్లు కీలకంగా వ్యవహరించనున్నారు. చెక్‌లిస్ట్ ప్రకారం వారు విధులు నిర్వహించాలి. పోలింగ్ రోజు బూత్‌లో జరిగే ప్రక్రియను పరిశీలించాలి. వెబ్‌క్యాస్టింగ్, పోలింగ్ బూత్‌లో ప్రిసైడింగ్ అధికారి విధుల తీరును గమనించారు. వారు చేసే ప్రతి అంశాన్ని పరిశీలించాలి. ఎంతమంది పోలింగ్ ఏజెంట్లు హాజరు అయ్యారని గమనించాలి. పోలింగ్ కంటే ముందుగానే బ్యాలెట్ బాక్స్‌లు ఖాళీగా ఉన్నాయా లేదా చెక్ చేసుకోవాలి. సీలింగ్ కరెక్టుగా చేస్తున్నారా, లేదా తెలుసుకోవాలి. పోలింగ్ ముగిసిన అనంతరం సాధారణ పరిశీలకులకు నివేదిక సమర్పించాలి. పోలింగ్ స్టేషన్‌లో ప్రశాంతంగా, నిబద్ధతతో పని చేయాలని మైక్రో అబ్జర్వర్లను సాధారణ పరిశీకులు షేక్ యాస్మిన్ భాష ఆదేశించారు.



దిశానిర్దేశం చేస్తున్న సాధారణ పరిశీలకులు షేక్ యాస్మిన్ బాష



సమావేశంలో పాల్గొన్న మైక్రో అబ్జర్వర్లు

పరిశీలనకే ఎక్కువ ప్రాధాన్య ఇవ్వాలని, విధుల పట్ల ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని సూచించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షకులు రామ్‌రెడ్డి, కృష్ణారెడ్డి వివరించారు. సమావేశంలో డీపీవో జయసుధ, డీఆర్డీవో శ్రీనివాస్, ఎల్‌డీఎం యాదగిరి, బీసీ వెల్ఫేర్ అధికారి మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎవరికీ భయపడకండి

### నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

### ఓటర్లకు ఎసిపి లక్ష్మీనారాయణ భరోసా



కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

**షాద్‌నగర్, డిసెంబరు 4, ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యం దేశంలో ఓటు ఎంతో విలువైందని దీనిని ఎన్నికల్లో బాధ్యతాయుతంగా భావించి నిర్భయంగా వేయాలని షాద్‌నగర్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎస్. లక్ష్మీనారాయణ ప్రజలకు సూచించారు. గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలంలోని మొగలిగిద్ద, ఎల్లంపల్లి చౌలపల్లి, కిషన్ నగర్ గ్రామాలలో ఏసిపి ఎస్. లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో షాద్ నగర్ పట్టణ సిఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో 60 మంది పోలీస్ సిబ్బందితో కలిసి గ్రామంలో అట్టహాసంగా పోలీసు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ లక్ష్మీనారాయణ మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య దేశంలో పౌరులు పేద ధనిక కులం మత విభేదాలు లేకుండా సమానంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపు నిచ్చారు. ఓటు హక్కును ఎన్నికల్లో స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్భ యంగా ఓటు వేయాలని కోరారు. నిర్భయంగా ఎన్నికల్లో తమ ఓటును వినియో గించుకోవాలని పోలీసులు ప్రజలకు అండగా ఉంటారని అన్నారు. ప్రభుత్వం ఓటు హక్కు ఉన్న వారికి అందరికీ పౌరులకు ఈ హక్కు కల్పించిందని ప్రజాస్వామ్యం అక్కు ప్రకారం ఓటు హక్కును నిష్పక్షపాతంగా వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల సందర్భంగా ఈ కవాతును గ్రామంలో ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించేందుకు ఏర్పాటు చేసినట్లు ఏసీపీ లక్ష్మీ నారాయణ వెల్లడించారు. భయభ్రాంతులకు గురికావద్దు సిఐ విజయ్ కుమార్.. ఎన్నికల సందర్భంగా ప్రజలు తమ ఓటును వినియోగించుకునే సమయంలో ఇలాంటి భయభ్రాంతులకు గురికావాల్సిన అవసరం లేదని షాద్ నగర్ పట్టణ సిఐ విజయ్ కుమార్ ప్రజలకు సూచించారు. ప్రజలకు ఇలాంటి ఇబ్బందులు ఉన్న వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు. ఇటీవల కంసాన్పల్లి గ్రామంలో ఓ యువకుడు ఎన్నికల సందర్భంగా జరిగిన ఘటనను ప్రజల ముందు ప్రస్తావించారు. ఏదైనా భయభ్రాంతులకు గురిచేసిన మభ్యపెట్టిన



స్థానికులకు సూచనలు ఇస్తున్న పోలీసు అధికారి

నిర్భయంగా పోలీసు శాఖను సంప్రదించాలని పోలీసులు రక్షణ కల్పిస్తారని తెలి పారు. శాంతి పద్ధతులకు విభాగం కల్పించే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగు తుందని విజయకుమార్ తెలిపారు. ముఖ్యంగా వాట్సాప్ లో ప్రత్యర్థుల మధ్య రెచ్చగొట్టే పోస్టులు పెట్టుకుంటున్నారని వారు పోలీస్ స్టేషన్ కోట్ల చుట్టు తిరగాల్సి ఉంటుం దని హెచ్చరించారు. పట్టణ సీఐ విజయకుమార్ తదితర పోలీసు అధికారులు సిబ్బంది హాజరయ్యారు.

## ఏకగ్రీవానికి నై సమరానికి సై



**కొడంగల్, డిసెంబర్ 4 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో పంచాయతీ ఎన్నికలు కాంగ్రెస్ నేతలకు ప్రతిష్టాత్మకంగా మారాయి. మొదటి విడుతలోనే ఎన్నికలు జరగనున్న కొడంగల్, బొంరాస్‌పేట్, దౌల్తాబాద్, దుద్యాల మండలాల్లో ఉపసంహరణ గడువు ముగిసింది. మండలంలో 25 గ్రామ పంచాయతీలకు ఈనెల 11న పోలింగ్ నిర్వహించటానికి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. టేకుల్‌కోడ్‌లో కాంగ్రెస్ మద్దతుదారులుగా ఉన్న సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. ఇక మండలంలోని మిగిలిన గ్రామాల్లో జరుగుతున్న పంచాయతీ పోరు నువ్వానేనా అన్నట్టు సాగుతోంది. పేరుకు ఇవి పార్టీలకతీతం అయినప్పటికీ ఎన్నికల వ్యూహ ప్రతి వ్యూహాలు అన్నీ రాజకీయ పార్టీల మధ్యే సాగుతున్నాయి. అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు తమ అనుచరులను రంగంలోకి దించి అధిక స్థానాల్లో గెలుపుకోసం పావులు కదుపుతున్నారు. వ్యూహ ప్రతివ్యూహాల్లో మునిగితెలుతున్నారు. స్థానిక పరిస్థితుల నేపథ్యంలో జరిగే ఎన్నికలు అయినందున సిఫార్సులకు అవకాశం లేకుండా గెలుపు గుర్రాలనే అభ్యర్థులుగా ఎంపిక చేసి పోటీకి దింపారు. కొన్నిచోట్ల కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థుల మధ్య పోటీ గట్టిగా ఉండే పరిస్థితులు కనిపిస్తున్నాయి. కొడంగల్ నుండి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న రేవంత్‌రెడ్డి సొంత ఇలాఖా కావడంతో ఆయన సోదరుడు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తిరుపతిరెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. గత కొన్ని రోజులుగా నియోజవర్గంలోని అన్ని గ్రామాల వారిగా సమీక్షలు చేస్తు విజయఢంకా మోగించాలని కార్యకర్తలు, నాయకులకు సూచించారు. ఇటీవలే కొడంగల్‌లో తన నివాసంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమీక్షలు చేశారు. ఈసారి ఎలాగైనా కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యేలా ప్రయత్నించినా ఫలితం దక్కలేదు. బీఆర్ఎస్ మద్దతుదారులను ఉపసంహరించేందుకు కాంగ్రెస్ నాయకులు చేసిన ప్రయత్నాలు ఫలించక పోవడంతో అన్ని గ్రామాల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మద్దతుదారుల మధ్య పోటీ నెలకొంది.

- సిఎం సొంత నియోజకవర్గంలో 25 పంచాయతీలు
- అన్నింటా హస్త గతమవటానికి కాంగ్రెస్ వ్యూహం
- సిఎం సోదరుడు రంగంలోకి దిగినా ఫలించని ఏకగ్రీవ ప్రయత్నాలు
- ఒకే ఒక్క చోట అధికారపార్టీతో ఏకాభిప్రాయం
- 24 పంచాయతీల్లోనూ ప్రతిష్టాత్మకంగా పోరు
- ఆధిపత్యం కోసం కాంగ్రెస్, బిఆర్ఎస్ వ్యూహ ప్రతివ్యూహాలు






సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## ఇంటింటికి వెళ్లండి

### చేసిన.. చేస్తున్న మంచిని చెప్పండి

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దిశా నిర్దేశం

**రంగారెడ్డి, డిసెంబరు 4, ప్రభాతవార్త :** సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందడమే లక్ష్యంగా నాయకులు ముందుకు సాగాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం శంషాబాద్‌లో ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రాబోయే సర్పంచ్ ఎలక్షన్లలో అనుసరించవలసిన ఎన్నికల వ్యూహాలు పార్టీ నాయకులు కార్యకర్తలతో చర్చించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం నాయకులకు దిశానిర్దేశం చేశారు. గ్రామ స్థాయిలో పోషించాల్సిన పాత్రపై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ప్రభుత్వ హయాంలో అమలు చేసిన, చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్త ప్రతి ఓటర్ ఇంటిని సందర్శించి పార్టీని, అభ్యర్థులను గెలిపించాలని కోరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గణేష్ గుప్త, వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, నేతలు మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మనీలా నన్ను క్షమించు..!

### పిల్లలు జాగ్రత్త - చనిపోతున్నా

### షాద్‌నగర్‌లో కలకలం సృష్టించిన సుందరాచారి వీడియో

### ఆందోళనలో కుటుంబ సభ్యులు

**షాద్‌నగర్, డిసెంబరు 4, ప్రభాతవార్త :** మనీలా నన్ను క్షమించు నాకు ఏ పని చేయబుద్ధి కావడం లేదు నేను చచ్చిపోతున్న పిల్లలను జాగ్రత్తగా చూసుకో అంటూ ఓ భర్త భార్యకు వీడియో మెసేజ్ పెట్టి ఆ తర్వాత స్విచ్ ఆఫ్ చేశాడు. భర్త ఆచూకీ తెలియక భార్య ఏం జరిగిందో అని తెలియక విలవిలలాడుతోంది. బుధవారం ఇంటి నుండి పనికి వెళ్తానని చెప్పి వెళ్లిన భర్త ఆ తర్వాత భార్యకు షాకింగ్ వీడియో పంపించాడు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని రాఘవేంద్ర కాలనీకి చెందిన సుందరా చారి (40) బుధవారం ఇంటి నుండి పనికి వెళ్తున్నానని చెప్పి ఉదయం 8గంటల 30 నిమిషాలకు వెళ్లిపోయాడు. మధ్యాహ్నం 12: 20 గంటలకు భార్య మనీలకు ఫోన్ చేసి తాను ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లుగా ఓ వీడియో సందేశాన్ని పంపించాడు. తనకు ఏ పని చేసే బుద్ధి కావడం లేదని తాను ఆత్మహత్య చేసుకుంటున్నానని తనను క్షమించాలని పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని ఆ వీడియోలోని సారాంశం. తన చావుపట్ల ఎవరు ఏ అపార్థం చేసుకోకూడదని తన చావు తర్వాత తన భార్య బిడ్డలను కూడా ఏమనకూడదని అదేవిధంగా తన అప్పులకు సం బంధించిన వారు తనను క్షమించాలని ఇబ్బంది పెట్టొద్దని సుందరాచారి వీడియో ద్వారా సందేశం పంపించి ఆ తర్వాత స్విచ్ ఆఫ్ చేశాడు. సుందరా చారి వీడియోలు ఓ చెరువు వద్ద ఉన్నట్టు కనిపిస్తోంది. ముళ్ళ పొదలతో నిండి ఉన్న ఆ చెరువు ఎక్కడ ఏమిటి అనేది ఇంకా సమాచారం తెలియ రావడం లేదు. భార్య మనీలా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. తన భర్త ఆచూకీ తెలిపేందుకు సహకరించాలని ఎక్కడైనా సుందరా చారికి సంబంధించిన ఆచూకీ తెలిస్తే పోలీసులకు తెలుపాలని ఆమె పేర్కొంది. పోలీసులు వెంటనే స్పందిస్తే తన భర్త తనకు దొరుకుతాడని తనకు న్యాయం చేయాలని మనీలా కోరుకుంటోంది. దుబాయ్ కోసమని మోసపోయాడా..? రాయలసీమ ప్రాంతంలోని కదిరి ప్రాంతానికి చెందిన సుందరా చారి కొన్నేళ్ల క్రితం నియోజకవర్గం లోని కొత్తూరు మండల ప్రాంతానికి చెందిన మనీలాతో వివాహం జరిగింది. భార్యాభర్తలు ఇరువురు పారిశ్రామికవాడలో ఆయా కంపెనీలలో రోజువారీగా పనిచేస్తూ ఉంటారు. వీరికి ఒక పాప ఉంది యువతి ఇంటర్మీడియట్ చదువుకుంటుంది. అయితే సుందరాచారి దుబాయ్ వెళ్లి ఏదైనా పనులు



సుందరాచారి

మిగతా 2లో

## అభివృద్ధి విషయంలో రాజీ వద్దు

### యుద్ధ ప్రాతిపదికన పనులు సాగాలి - కమిషనర్‌కు ఎమ్మెల్యే శంకర్ ఆదేశం

**షాద్‌నగర్, డిసెంబరు 4, ప్రభాతవార్త :** షాద్‌నగర్ పట్టణంలో ప్రజలకు ఇలాంటి ఇబ్బందులు రానివ్వకుండా అధికారులు సిబ్బంది ఎప్పటికప్పుడు చొరవ చూపుతూ చర్యలు చేపట్టాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్థానిక మున్సిపల్ కమిషనర్ సునీతా రెడ్డిని ఆదేశించారు. గురువారం షాద్‌నగర్ మున్సిపాలిటీ కార్యాలయాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. వివిధ విభాగాల సిబ్బందికి సంబంధించిన రిజిస్టర్ పట్టికను పరిశీలించారు. అందరూ సమయపాలన కచ్చితంగా పాటించాలని సూచించారు.

ప్రజలకు కార్యాలయ వేళల్లో అందు బాటులో ఉండాలని ఆదేశించారు. అనంతరం అభివృద్ధి పనుల పురోగతికి సంబం ధించి సమీక్షించారు. ముఖ్యంగా పట్టణంలో నూతనంగా చేపడుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్ల పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. ఇంకా ప్రారంభం కాని పనుల విషయంలో ఆటంకాలు, సాంకేతిక లోపాలు ఉంటే తన దృష్టికి వెంటనే తీసుకురావాలని కోరారు.



మున్సిపల్ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్

అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజీ పడాల్సిన అవసరం లేదని స్పష్టంచేశారు. యుద్ధ ప్రాతిపదికను అభివృద్ధి పనులు చేపట్టాలని కమిషనర్ సునీత రెడ్డిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, నేతలు అగ్గనూర్ బస్వ, చెంది తిరుపతి రెడ్డి, మహ్మద్ ఇబ్రహీం, శ్రీనివాస్ యాదవ్, జమ్రుద్ ఖాన్, కృష్ణా రెడ్డి, దామోదర్ రెడ్డీ, మురళీ మోహన్ (అప్పి), యాదిగిరి యాదవ్, నలమోని శ్రీధర్, ముబారక్ అలీ ఖాన్, అర్జున్ లక్ష్మణ్, షఫీద్దీన్, మాధవలు యాదవ్, మనీష్, జగదీశ్వర్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా కోనాపూర్ సర్పంచ్ ఎన్నిక

**ఆమనగల్లు, డిసెంబరు 4, ప్రభాతవార్త:** త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఆమనగల్లు మండలంలోని పలు పంచాయతీల పాలకవర్గాలు ఏకగ్రీవం అయ్యాయి. ఏకగ్రీవం అయిన స్థానాల వివరాలను ఎన్నికల కమిషన్ అధికారులు అధికారికంగా వెల్లడించవలసి ఉంది. మండల పరిధిలోని కోనాపూర్ గ్రామపంచాయతీ సర్పంచి పదవి ఎస్టీ మహిళకు రిజర్వేషన్ కేటాయించారు. నామినేషన్ల దాఖలు గడువు ప్రక్రియ డిసెంబరు 2తో ముగియడంతో కోనాపూర్ గ్రామానికి చెందిన బెల్లంకొండ శ్రీలత సైదులు వేసిన నామినేషన్ పత్రాలు ఒక్కటే దాఖలు అయ్యాయి. దీంతో ఆగ్రామ పంచాయతీ సర్పంచి పదవి ఇప్పటికే ఏకగ్రీవం అయింది. అలాగే 13 పంచాయతీలకు 112 వార్డులలో 14 వార్డులు కూడా ఏకగ్రీవమయ్యాయి. మండల పరిధిలోని శంకర్‌కొండ తండా పంచాయతీలో నాలుగు వార్డులు 2, 4, 5, 6 కాగా, మేడిగడ్డ తండాలో మూడు వార్డులు 6, 7, 10, సీతారాంనగర్‌తండాలో ఒకటి వార్డు నెంబర్ 3, కొత్తకుంటతండా ఐదు వార్డులు వార్డు నెంబర్లు 1,2, 3, 5, 8 చెన్నంపల్లి ఒకటి వార్డు నెంబర్ 1లో ఒక్కొక్క నామినేషన్ పత్రాలు దాఖలు కావడంతో ఆవార్డులన్ని ఏకగ్రీవమయ్యాయి. వీటిని ఎన్నికల అధికారులు అధికారికంగా ప్రకటించవలసి ఉంది.



శ్రీలతకు మిఠాయి తినిపిస్తున్న భర్త సైదులు

## అవకాశవాద రాజకీయాలు ఆపండి

**తాండూరు, డిసెంబరు 4, ప్రభాతవార్త:** అవకాశవాద రాజకీయలు చేస్తున్న మార్కెట్ కమిటి చైర్మెన్ బాల్‌రెడ్డి, డిసిసిబి వైస్ చైర్మెన్ సంగెం రవిగౌడ్‌కు మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిని విమర్శించే అర్హత లేదని తాండూరు నియోజకవర్గ బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు అనిల్ బాండ్ పేర్కొన్నారు. చెన్నారం దగ్గర గల రైస్‌మిల్లులో దాదాపు మూడు కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడిన ఇప్పటి వరకు కేసు ఎందుకు ముందుకు సాగడంలేదని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి విద్యార్థుల భవిషత్తు కోసం నర్సింగ్ కళాశాల, మెడికల్ కళాశాల, డిగ్రి కళాశాలతో పాటు గురుకుల కళాశాలలను తీసుకొస్తే వాటిని కొడంగల్‌కు తరలించిన ఎమ్మెల్యే ఎందుకు మౌనంగా ఉన్నారో జవాబు చెప్పాలని అన్నారు.



ట్రోఫీ ఆవిష్కరణలో ఛాముండేశ్వరినాథ్, భరత్‌రెడ్డి, అభిషేక్‌రెడ్డి తదితరులు

## సందడిగా నెక్ జేపీఎల్ ట్రోఫీ ఆవిష్కరణ

**ట్రోఫీని ఆవిష్కరించిన చాముండేశ్వర్‌నాథ్**

**హైదరాబాద్, డిసెంబరు 4,ప్రభాతవార్త:** నెక్ జర్నలిస్ట్ ప్రీమియర్ లీగ్ (జేపీఎల్) సీజన్-2 ట్రోఫీను బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్ సభ్యుడు చాముండేశ్వర్‌నాథ్, ఎన్ఈ సీసీ ఏజీఎం సంజీవ్ చింతావర్ ఆవిష్కరించారు. గురువారం ఫిల్మ్‌నగర్ కల్చరల్ క్లబ్ సెంటర్ (ఎఫ్ఎన్‌సీసీ)లో జేపీఎల్ ట్రోఫీ ఆవిష్కరణ సందడిగా జరిగింది. అనంతరం రన్నరప్ ట్రోఫీని స్పోర్టిఫ మేనేజింగ్ డైరెక్టర్ సి.భరత్ రెడ్డి, మ్యాచ్ అవా ర్డ్స్‌ను ఇండీ రేసింగ్ యజమాని కె.అభిషేక్ రెడ్డి, క్రిక్ క్లబ్స్ సీఈఓ గణేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చాముండేశ్వర్ నాథ్ మాట్లాడుతూ జర్నలిస్టులందరూ ఇలా ఒక వేదిక పైకి వచ్చి లీగ్‌లో ఆడతుండడం అభినందనీయమని అన్నారు. మీడి యా సంస్థలన్నింటిని కలిపి జేపీఎల్‌ను నిర్వహిస్తున్న స్పోర్ట్స్ జర్నలిస్ట్ అసోసియేషన్ తెలంగాణ (ఎస్‌జాట్)ను ప్రత్యేకంగా అభినందించారు. క్రికెటర్ల ఆటతీరు, మ్యాచ్ ఫలితాలపై తమదై న శైలిలో విశ్లేషణలు చేసే జర్నలిస్టులకు ఇప్పుడు ఆటగాళ్ల కష్టాలు, వారు పడే శ్రమ ఈ జేపీఎల్ ద్వారా అర్థమవుతుందని చాముండేశ్వర్ నాథ్ చమత్కరించారు. ఈ టోర్నీలో ఉత్తమ ప్లేయర్‌గా నిలిచిన వారికి ఎంఎల్ఆర్ మోటర్స్ నుంచి రూ.1 లక్ష 25 వేలు ఖరీదు గల ఈవీ స్కూటర్‌ను బహుమతిగా ప్రదానం చేయనున్నానని ప్రకటించారు. 7వ తేదీ నుంచి మ్యాచ్‌లుఈనెల 7వ తేదీ నుంచి ఐదు రోజుల పాటు దుండిగల్‌లోని ఎంఎల్ఆర్ఐటీ క్రికెట్ గ్రౌండ్స్‌లో ఈ టీ20 టోర్నమెంట్ జరగనుంది. మొత్తం పది ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జట్లు ఇందులో పాల్గొంటున్నాయి. హెచ్‌సీఏ మాజీ కార్యదర్శి విజయానంద్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీగురుదత్త జయంతి వేడుకలు

**హైదరాబాద్, డిసెంబరు 4 ప్రభాతవార్త :** శ్రీగురుదత్త జయంతి వేడుకలు గురువారం నల్లకుంట, బాయమ్మగల్లీలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంబ ర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భం గా శ్రీగురుదత్తా ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో నల్లకుంట సిఐ మారుతిప్రసాద్, ఎస్సై శ్రీనివాసరావు, బిఆర్ఎస్ నాయకులు మోడీ ప్రసాద్, విజేందర్‌సాగర్, మూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఉత్స వాల నిర్వహకులు మోహన్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌తో పాటు పలువురు అతిథులను శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం వందలాది మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



4వ వార్డు రాజలింగం గార్డెన్‌లో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

## డ్రైనేజీ, మంచినీటి సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే శ్రీగణేష్

**కంటోన్మెంట్,డిసెంబర్ 4 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ నియోజకవ ర్గంలోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. గురువారం 4వ వార్డు శ్రీనివాస గార్డెన్, రాజలింగార్డెన్,శ్రీరంగ గార్డెన్ పరిసర ప్రాం తాల్లో ఆయన పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బస్తీలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని, నూతన బోర్‌వె ల్స్‌ను ఏర్పాటు చేయాలని, కమ్యూనిటీ హాల్స్‌ను ఏర్పాటు చేయా లని ఆయన దృష్టికి తెచ్చారు. వెంటనే వాటిని పరిష్కరిస్తామని సూచించారు. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం ద్వారా కంటోన్మెంట్ బోర్డుకు వచ్చిన రూ.303 కోట్లతో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరు స్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దుడ్డు సత్య నారాయణ,శ్రీరామ్ ఆనంద్, సురేఖ,మహేశ్,సాంబ శివ, ధనశ్రీ, సంజీవరావ్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీకోసం పనిచేసే నేతలకు అవకాశం కల్పించాలి

**కూకట్‌పల్లి, డిసెంబర్ 4, ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడిన కాంగ్రెస్ నేత లకు నామినేటర్ పదవుల్లో అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిరుమర్తిరాజు పేర్కొన్నారు. కష్టకాలంలో కాంగ్రేస్ పార్టీకి 2009 నుండి కాంగ్రేస్ పార్టీనీ నమ్ముకొని పార్టీలో కొనసాగుతున్న పార్టీ చేపట్టిన అన్ని కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొ న్న ఎన్ని ఒడిదుడుకులు వచ్చిన బెదిరింపులు వచ్చిన భయపడలేదు అన్నారు. తనను గుర్తించి నామినేటెడ్ పదివి ఇవ్వాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌ని కలిసి తన బయోడేటా చిరుమర్తి రాజు అందజేశారు.

# ఆమనగల్లులో ఆధ్యాత్మిక శోభ

**వైభవంగా ఆర్ష వేదాంత విజ్ఞాన సభలు ప్రారంభం**
**తరలివచ్చిన పీఠాధిపతులు**



ఆధ్యాత్మిక మహాసభలకు హాజరైన భక్తులు



ప్రసంగిస్తున్న శివానందస్వామి

**ఆమనగల్లు, డిసెంబరు 4, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలోని శుద్ధానందస్వామిక్షేత్రం-శ్రీరామదూత ఆశ్రమం ఆధ్వర్యంలో మొదలైన ఆర్ష వేదాంత విజ్ఞాన మహాసభలు వైభవంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలోని వాసవి కళ్యాణ మండపం ఫంక్షన్ హాలులో జరిగిన మహాసభలు ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ శివానందస్వామి ఆధ్వర్యంలో జరిగాయి. సభలకు పలువురు పీఠాధిపతులు, ఆధ్యాత్మిక గురువులు, వివిధ రంగాల ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మహాసభల ప్రారంభం సందర్భంగా తొలిరోజు సుప్రభాత సేవలతో మొదలై సాయంత్రం శాంతిమంత్రాలు, హారతి తీర్థ ప్రసాదాలతో ముగించారు. అఖండ పారాయణం, మద్భగవద్గీత ప్రథమషట్క పారాయణం, యజ్ఞేశ్వర స్థాపన, శ్రీ విష్ణుసహస్రహనామ యజ్ఞం జరిగాయి. మహాసభలకు భక్తులు పెద్దసంఖ్యలో హాజరైనారు. ఈసందర్భంగా పలువురు పీఠాధిపతులు ఆధ్యా త్మిక ప్రవచనాలు, ప్రసంగాలు చేశారు. మహాసభలకు హాజరైన భక్తులకు నిర్వహకులు అన్నప్రసాదాలు పంపిణి చేశారు.

కార్యక్రమంలో భక్తులు సముద్రాల కృష్ణయ్య, నటరాజ్ యాదయ్యగుప్త, దొంతు సత్యనారాయణ, ఆకుల బుచ్చయ్య, తల్లోజు వెంకటయ్య, బావండ్ల అంజయ్య, శ్రీకన్యకపరమేశ్వరి దేవాలయం అభివృద్ధి కమిటి అధ్యక్షుడు వీరబొమ్మ రాంమోహన్‌గుప్త, డాక్టర్ బికుమాండ్ల శ్రీనివాస్‌గుప్త, బికుమాండ్ల నర్సింహ్మాగుప్త తదితరులు పాల్గొన్నారు.

# మా పొట్టకొట్టకండి ఎమ్మెల్యే గారూ

**-మూడు తరాలుగా సాగుచేసుకుని బతుకుతున్నాం**
**- గతంలో ప్రభుత్వం ఇచ్చిన భూములనే వెనక్కి తీసుకుంటే ఎలా?**



ధర్నాలో పాల్గొన్న స్థానికులు

**మొయినాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త :** దశాబ్దాలుగా తాము సాగుచేసుకుంటున్న భూములకు అధికారికంగా పట్టాలు ఇవ్వాలని మండల పరిధిలోని మొయినాబాద్ మున్సి పాలిటి లోని పెద్దమంగళారం దళితవాడకు చెందిన పలువురు డిమాం డ్ చేశారు. 45 ఏళ్ళుగా సర్వే నెం. 218కు చెందిన 6 ఎకరాల 14 గుంటలు, 149 సర్వే నెంబరుకు చెందిన రెండు ఎకరాల్లో 75 ఎస్సి, బిసి నిరుపేద కుటుంబాలు మూడు తరా లుగా సాగు చేసుకుంటున్నాయని వివరించారు. హార్టికల్చర్ పేరుతో ఆ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాల నుకోవటం తగదని పేర్కొన్నారు. తమ ఆర్థిక సామాజికతను పెంపొందించేందుకు నాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ భూములు కేటాయించి, తమకు రుణాలు కూడా ఇచ్చి తమ ఎదుగుదలకు తోడ్పడిందని తెలిపారు. ఇప్పుడు ఆదే కాంగ్రెస్ ప్రభుత్వం బలవంతంగా మమల్ని బయటకు పంపుతుండటం విడ్డూరంగా ఉందన్నారు. తమ ఎమ్మెల్యే తమ సామాజక వర్గానికే చెందినా తమకు న్యాయం జరిగేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురా వటంలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు.

గత వారం రోజులుగా తాను నిరసన వ్యక్తంచేస్తున్నా ఎమ్మెల్యే కనీసం తమ గోడు పట్టించుకోకపోగా.. తమ శిబిరంపై కన్నెత్తి చూడటంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. తమ పొట్ట కొట్టే విధంగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఎమ్మెల్యే కాలే యాదయ్య వ్యతిరేకిం చాలని వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోండి



గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిసి జర్నలిస్టుల సమస్యలను వివరిస్తున్న బిఎంఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర శాఖ ప్రతినిధులు

**హైదరాబాద్ డిసెంబర్ 4,ప్రభాతవార్త :**

రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను బిఎం ఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర శాఖ గురువారం గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ దృష్టికి దృష్టికి తీసుకెళ్ళింది. గురువారం యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నందనం కృపాకర్, అధ్యక్షుడు రాణా ప్రతాప్ (రజ్జు భయ్యా), ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్, కార్యదర్శి శివనాధుని ప్రమోద్ కుమార్, కప్పర ప్రసాద్ తదితరులతో కూడిన ప్రతి నిధి బృందం గురువారం లోకభవన్ లో గవర్నర్ ను కలసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించింది. రాష్ట్రంలోని జర్నలిస్టులకు సంబంధించి అక్రిడికేషన్ల జారి ప్రక్రియలో రెండేళ్లుగా జరుగు తున్న జాప్యాన్ని యూనియన్ ప్రతినిధి బృందం గవర్నర్ దృష్టికి తీసుకువచ్చింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం 219 కార్మిక చట్టాల స్థానంలో తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్ లలో ఎలక్ట్రానిక్, డిజిటల్, వెబ్ మీడియాకు అవకాశం కల్పించడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపింది. తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ పాలసీలో కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు డిజిటల్,వెబ్ జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని కోరింది. ఆరోగ్య బీమా అమలులో అంతులేని నిరక్ష్యంల గ్రామీణ జర్నలిస్టులకు శాపంగా పరిణమించిందని యూనియన్ నేతలు గవర్నర్ ద్రుష్టికి తెచ్చా రు. రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వం హెల్త్ కార్డులు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో జర్నలిస్టుల నివేశన స్థలాల సమస్య లు ఏళ్ళ తరబడి కొలిక్కి రాకపోవడం వల్ల జర్నలిస్టుల సొంతింటి కల నెరవేరడం లేదన్నారు. ఈ విషయంలో సత్వర నిర్ణయం తీసుకునే విధంగా ప్రభుత్వానికి సూచన చేయాలని కోరారు. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు మెట్రోలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. అదే విధంగా జాతీయ రహదారులపై టోల్ ప్లాజాల వద్ద జర్నలిస్టులకు రాయితీ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వెలువడుతున్న స్థానిక దినపత్రికల మనుగడ కోసం సమాచార శాఖ కార్యా లయంలో ఎన్ ప్యానల్ మెంట్ వేగవంతం చేయాలని, అర్హత గల పత్రికల ఎన్ ప్యానల్ మెంట్ పూర్తి చేస్తూ,పెరిగిన ధరలకు అనుగుణంగా వాటి రేట్

# ఘనంగా ఆచార్య రాంరెడ్డి జయంతి వేడుకలు

**- ఇగ్నో వీసీ ఆచార్య ఉమా కాంజీలాల్‌కు ఎక్స్‌లెన్స్ అవార్డు**



ఆచార్య ఉమా కాంజీలాల్‌కు అవార్డును అందిస్తున్న ఆచార్య ఘంటా చక్రపాణి, ఆచార్య హరగోపాల్, ఆచార్య రాజేంద్రప్రసాద్, ఆచార్య ఎస్వీ ప్రసాద్, డాక్టర్ ఎల్వీకే రెడ్డి. ఆచార్య సుధారాణి.

**జూబ్లీహిల్స్, డిసెంబరు 4, ప్రభాతవార్తః** దూరవిద్య పితామహుడు, ప్రఖ్యాత విద్యావేత్త ప్రొఫెసర్ జి. రాం రెడ్డి 96వ జయంతిని డా. బి. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా నిర్వహించిన స్మారకోపన్యాసంలో కృష్ణకాంత హండికి స్టేట్ ఓపెన్ యూనివర్సిటీ (అస్సాం) వైస్ ఛాన్సలర్ ప్రొ. రాజేంద్ర ప్రసాద్ దాస్ ముఖ్య అతిథిగా హాజరై నూతన విద్యా విధానం 2020 యుగంలో భారతీయ ఓపెన్ యూనివర్సిటీలను పునఃసృష్టించడం అనే అంశంపై ప్రసం గించారు. దూర విద్యా విధానంలో అభ్యసించే విద్యార్థుల ఉపాధి సామర్థం పెంచడానికి అవసరమైన సాంకేతికతను విశ్వవిద్యాలయాలు సమకూర్చుకోవాలని సూచించారు. డిజిటల్ అక్షరాస్యత, కమ్యూనికేషన్ మరియు ప్రతీ అంశంపై నిశిత పరిశీలన వంటి నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలని ప్రొఫెసర్ రాజేంద్ర ప్రసాద్ దాస్ ఉద్ఘాటిం చారు. విద్యార్థుల అభ్యసనానికి అవసరమైన టెక్నాలజీపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. పరిశ్రమలు - విద్యా సంస్థల మధ్య అవగాహన ఒప్పందాలు జరగాలని, పరిశ్రమకు అవసరమైన విధంగా విద్యార్థుల్లో స్కిల్ పెంపొందే విధంగా పాఠ్యాంశాల రూపకల్పన జరగాలని వివరించారు. దూర విద్యలో అభ్యసించే విద్యార్థులకు సమ్మిళిత, నాణ్యమైన విద్య అందుబాటులోకి తెచ్చినప్పుడే ప్రొఫెసర్ రెడ్డి ఆశయ కృషి చేసినట్లు అవుతుంది అని ఆ దిశగా దేశంలోని అన్ని విద్యా సంస్థలు కృషి చేయాలని ప్రొఫెసర్ రాజేంద్ర ప్రసాద్ దాస్ పిలుపునిచ్చారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఘంటా చక్రపాణి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులను ఉన్నత విద్యా వంతులుగా తీర్చిదిద్దడంలో దూర విద్య పితామహు డు ప్రొ.జి. రాంరెడ్డి దూర దృష్టి అనుసరనీయమన్నారు. రానున్న రోజుల్లో అంబేద్కర్ వర్సిటీ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలను చేపట్టనున్నట్లు వెల్లడించారు. విశ్వవిద్యాలయంలో ప్రొ. రాం రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేసేలా నిర్ణయం తీసుకుంటామని వీసీ ప్రొ. ఘంటా చక్ర పాణి వెల్లడించారు. దేశవ్యాప్తంగా ఓపెన్ డిస్టెన్స్ లెర్నింగ్ రంగంలో అత్యుత్తమ కృషి చేసినందుకు ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ (ఇగ్నో) వీసీ ప్రొ. ఉమా కాంజీలాల్ కు ప్రొ. జి. రాం రెడ్డి ఎక్సలెన్స్ అవార్డ్ - 2025 ను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత ప్రొఫెసర్ ఉమా కంజిలాల్ మాట్లాడుతూ....ఈ అవార్డు దూర విద్యా వ్యాప్తిలో తన భాద్యతను మరింత పెంచిందని పేర్కొన్నారు. అవార్డు ను ఇగ్నో విద్యార్థులకు, సిబ్బందికి అంకితం చేస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం ప్రొ.జి. రాంరెడ్డి జీవిత చరిత్ర రేఖా చిత్ర పుస్తకాన్ని ప్రొ.జి. రాంరెడ్డి ట్రస్ట్ కార్యదర్శి ప్రొ. జి. హరగోపాల్, ఆవిష్కరించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ మాజీ ఉపకులపతి ప్రొ.వి.ఎస్. ప్రసాద్, అకాడమిక్ డైరెక్టర్ ప్రొ. జి. పుష్పా చక్రపాణి, రిజిస్ట్రార్ డా. ఎల్. విజయ కృష్ణారెడ్డి, జి. ఆర్. సి. ఆర్ అండ్ డి డైరెక్టర్ ప్రొ. ఇ. సుధా రాణి , ప్రొ. జి. రాంరెడ్డి సతీమణి ప్రమీలా రాంరె డ్డి, ఆయన కుమార్తె జ్యోతి, విశ్వవిద్యాలయ మాజీ ఉపకులపతి ప్రొ.కె. సీతరామారావు, యశ్వంత్ రావు చౌహాన్ మహారాష్ట్ర ఓపెన్ యూనివర్సిటీ మాజీ వీసీ ప్రొ. వాయునంధన్, డీన్స్, ప్రొ.జి. రాం రెడ్డి ట్రస్ట్ సభ్యులు అన్ని విభాగాల అధిపతులు, ఉద్యోగ సంఘాల నాయ కులు పాల్గొన్నారు. అంతకు ముందు విశ్వవిద్యాలయ ఉద్యోగులు ప్రొ.జి. రాంరెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.

## భారతీయ సంస్కృతిలో చేనేత వృత్తులది ప్రధాన పాత్ర : ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్

**జూబ్లీహిల్స్, డిసెంబరు 4, ప్రభాతవార్తః** భారతీయ సంస్కృతిలో చేనేత వృత్తులు ప్రధాన పాత్ర పోషిస్తా యని తెలంగాణ హ్యాండ్లూమ్ టెక్స్‌టైల్, ఎండోమెంట్ ప్రిన్సి పల్ సెక్రటరీ శైలజా రామయ్యార్ అన్నారు. శ్రీనగర్‌కాలనీలోని సత్యసాయినిగమాగమంలో గురువారం ఇండియన్ సిల్క్ గ్యాలరీ పేరిట ఏర్పాటుచేసిన ప్రదర్శనను ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. మన చేనేత కళలను పరిరక్షించుకోవాల్సి న బాధ్యత మనపైనే ఉందన్నారు. ఇండియన్ సిల్క్ గ్యాలరీలో చీరలు కళాత్మక నైపుణ్యా నికి, నాణ్యమైన ఉత్పత్తులకు వేదికగా నిలుస్తాయన్నారు. దేశంలో 14 రాష్ట్రాలకు చెందిన చేనేత కళాకారులు తమ ఉత్పత్తులను ఇక్కడ ఏర్పాటుచేశారన్నారు. చేనేత కళలను, కళాకారులను ప్రోత్స హించాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దేశంలో అన్ని ప్రాంతాల చేనేత కళాకారులను ఒకేచోట చేర్చి వారి ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు అందిస్తున్నట్లు నిర్వాహకులు శ్రీనివాసరావు, వినయ్‌కుమార్‌లు తెలిపారు. క్రిస్మ స్, సంక్రాంతి పండుగలకు సంబంధించిన అన్ని రకాల ఉత్పత్తులను అందుబాటులో ఉంచామన్నారు. దాదా పు 80 స్టాల్స్ ఏర్పాటుచేశామని ఈ నెల 10 వరకు ఈ ప్రదర్శన అందుబాటులో ఉంటుందన్నారు.

## మనీలా నన్ను క్షమించు

(మొదటి పేజీ తరువాయి)

చేసుకొని బ్రతుకుదామని ఆశించాడని కుటుంబ సభ్యులు మనీల చుట్టుపక్కల కాలనీవాసులు తెలి పారు. దుబాయ్ వెళ్లాలని హైదరాబాద్‌లో ఓ బ్రోకర్‌ను ఆశ్రయించాడు. అతనికి దాదాపు 2 లక్షల రూపాయల వరకు చెల్లించాడు అని కుటుంబ సభ్యులు పేర్కొంటున్నారు. అతను కొంతకాలంగా ఇతని దుబాయ్ పంపకుండా బ్రోకర్ వేధిస్తున్నాడనీ కాలనీ వసూలు చెబుతున్నారు. అయితే బ్రోకర్ నిలదీస్తే అతను ఏ విషయం చెప్పకుండా దాటావేస్తూ చివరకు ఆ రెండు లక్షల రూపాయలు కూడా ఇవ్వకుండా బెదిరిస్తున్న నేపథ్యంలోనే జీవితంపై విరక్తి చెంది సుందరా చారి ఇంటి నుండి వెళ్లిపోయాడా అన్న అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. షాద్ నగర్ పోలీసులు కూడా ఈ అంశంపై విచారణ జరుపుకున్నారు. ప్రస్తుతం సుందరాచారి ఏమయ్యాడు అనే ఉత్కంఠ నెలకొంది.



బస్సులో పోగొట్టుకున్న 6.53 లక్షల సొత్తున బాధితుడికి అప్పగిస్తున్న కంటోన్మెంట్ డిఎం సుధాకర్ రావ్ తదితరులు

## పోగొట్టుకున్న బంగారు అభరణాలు, నగదు బాధితుడికి అప్పగింత

**కండక్టర్ నిజాయితీని అభినందించిన బాధితుడు**

**అడ్డగుట్ట,డిసెంబర్ 4 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ జెబిఎస్ నుంచి ఇబ్రహీం పట్నంకు 279 రూట్ బస్‌లో నల్గొండ జిల్లా మర్రిగూడ ప్రాంతానికి గిరిదర చారి అనే వ్యక్తి హస్థినాపురంలో ఆర్టీసి బస్సు నఎక్కి ఇబ్రహీంపట్నంలో దిగిపోయాడు. తన వెంట తెచ్చుకున్న బ్యా గ్ 45 గ్రాముల బంగారు అభరణాలు, 235 గ్రాముల వెండి అభర ణాలు, 35వేల నగదుతో ఉన్న బ్యాగ్‌ను మర్చిపోయి వెళ్లిపోయా డు. ఆ బ్యాగ్‌ను గమనించిన కండక్టర్ మహేందర్, కంటోన్మెంట్ డిపో మేనేజర్ సుధాకర్ రావ్‌కు అప్పగించారు. బాధితుడు పోగొట్టు కున్న వస్తువుల ఆధారాలను పరిశీలించి బాధితుడికి సెక్యూరిటీ సి బ్బంది, అసిస్టెంట్ మేనేజర్ శ్రీక్రిష్ణ, కంట్రోలర్లు ఆర్.ఎస్.రెడ్డి, నాయుడుల సమక్షంలో తిరిగి అప్పగించారు. బస్సులో పోగొట్టు కున్న బంగారు అభరణాలు, నగదును నిజాయితీగా అప్పగించినందుకు బాధితుడు గిరిదర్ చారి ఆర్టీసి కండక్టర్ మహేందర్, డిపో మేనేజర్ సుధాకర్ రావ్, ఆర్టీసి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.




విద్యార్థికి విద్యా సామగ్రి అందజేస్తున్న దాత డా. దీప మేడిపల్లి

## వైద్య విద్యార్థికి విద్యా సామగ్రి అందజేత

**నిజాంపేట్, డిసెంబర్ 4, ప్రభాతవార్త**

హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం సిద్దిపే ట్ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో మొదటి సంవత్స రం చదువు తున్న వైద్య విద్యార్థి జర్పల పవన్‌కు రోడా మేస్త్రీకి చెందిన దాత (దీపాస్ డెంటల్ కేర్) డా. దీప మేడిపల్లి చేతుల మీదుగా రూ.7000 విలువగల విద్యా సామగ్రితో పాటు రూ.3,000 నగదును అందించినట్లు ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్ తెలి పారు. ఈ సందర్భంగా రవి నాయక్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా చెందిన జర్పల పవన్ తల్లిదండ్రులు కూలి పని చేసుకుంటూ నీట్ కోచింగ్ తీసుకోకుండానే ఇంటిదగ్గర ప్రిపరేషన్ అయి, ఈ సారి విడుదలైన నీట్‌లో 436 మార్కులు సాధించి సిద్దిపేట్ గవర్నమెంట్ మెడికల్ కాలేజ్‌లో ఎంబీబీఎస్ మొదటి సంవత్స రం అడ్మిషన్ అవ డం జరిగిందన్నారు. ఆ అబ్బాయికి దాతల సహకారంతో ట్రస్టు ద్వా రా స్టడీ మెటీరియల్, చెతాస్కోప్, రూ.3000 నగదు అందించడం జరిగిందన్నారు. విద్యార్థి కుటుంబ సభ్యులు దాత మేడిపల్లి దీపకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మచ్చ బాలకృష్ణ, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన బ్రహ్మోత్సవాలు

**అల్వాల్, డిసెంబరు 4 ప్రభాతవార్త:** శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్స వాలు గురువారం ముగిసాయి. పది రోజులు పాటు సాగిన ఉత్స వాలులో ఆఖరి రోజు శ్రీవారి చక్రస్నానం, పూర్ణాహుతి, శతఘటాభిషేకం, ప్రత్యేక అలంకరణలు తదితర క్రతువులను పండితులు నిర్వహించారు. అన్న ప్రసాద వితరణలో పెద్ద సంఖ్య లో భక్తులు పాల్గొన్నారు. అల్వాల్ డిసి శ్రీనివాస్ రెడ్డి, మచ్చబొ ల్లారం కార్పొరేటర్ జితేందర్‌నాథ్, ప్రముఖ అడ్వకేట్ ప్రతాప్ రెడ్డిలు స్వామి వారిని దర్శించుకున్నారు.

## వికలాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

**అత్తాపూర్ డిసెంబర్ 4,ప్రభాతవార్త :**



అంగవైకల్యం మనోస్థైర్యానికి అడ్డురాదని వికలాంగులు ఆత్మవిశ్వా సంతో ముందుకు సాగాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం రాజేంద్రనగర్ మున్సి పల్ కార్యాలయం లో ప్రపంచ వికలాంగుల దినోత్స వాన్ని పురస్కరించుకొని డిప్యూటీ కమిషనర్ సరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మె ల్యే ప్రకాష్ గౌడ్ హాజరై వికలాంగులకు ఉచితంగా బ్లాంకెట్స్ పంపిణీ చేశారు. అనంతరం వికలాంగులకు 28లక్షల రూపాయల చెక్కు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... .వికలాంగులు మానసికంగా బాధ పడోద్దని, వారికి మనోధైర్యం చెప్పారు. వికలాంగులు అన్ని రంగాల్లో రాణిస్తూ సమాజంలో దుసు కెపోతున్నారని అన్నారు. అంగవైకల్యం ఉన్న తమతో అన్ని సాధ్యమని నిరూపిస్తున్నారన్నారు. ఈ కార్య క్రమంలో డిపిఓ స్వాతి, టివిఎస్ ప్రెసిడెంట్ మహబూబ్, సిద్ధప్ప, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహ స్థాపనపై వివాదం తగదు

**టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సాయిబాబా**

**ముషీరాబాద్, డిసెంబర్ 4, ప్రభాతవార్త:** ఎస్పీ బాలసుబ్ర హ్మణ్యం విగ్రహ స్థాపనపై వివాదం తగదని, కళలకు ప్రాంతీ యత మకిలి పులమటం మంచిది కాదని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా స్పష్టం చేశారు. గురువా రం టీడీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రవీంద్రభారతి వద్ద అత్యున్నత తెలుగు గాయకుడు ఎస్.పీ.బాలసుబ్రహ్మణ్యం విగ్రహం పెట్టడాన్ని అడ్డుకోవటం అమానుషమని, కళ, కళాకారుడు ఏ ప్రాంతానికి చెందిన వాడైనా దైవంతో సమానమని, తెలంగాణ వాడు కాదు కాబట్టి ఎస్పీబీ విగ్రహం హైదరాబాద్‌లో పెట్టకూడదని కొంద రు తెలంగాణ వాదులు సంకుచితత్వం చూపటం యావత్ తెలుగువారికే అవమానమన్నారు. ఎస్పీబీ విగ్రహం పెట్టటం వల్ల ఎటువంటి ఇబ్బంది లేదని, ఏమైనా ఇబ్బందిగా భావిస్తే ప్రజల అభిప్రాయాన్ని సేకరించి, ప్రజల ఆమోదంతో విగ్రహం ఏర్పాటుచేయాలని సూచించారు. ప్రాంతీయతా ఉన్మాదం వల్ల తెలుగు భాష, జాతి ఘనత, కళ, ఔన్నత్యం దెబ్బతినే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో టీడీపీ నేతలు నల్లెల్ల కిషోర్, బాలరాజ్‌గౌడ్, ఎస్.ప్రకాష్, కిరణ్, తడక వినోద్, అనిల్‌కురుమ పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS
CLASSIFIEDS

డాక్యుమెంట్ పోయింది
★ బద్రి వేణుగోపాల్ S/o బద్రి అంజయ్య ఇంటి నెంబర్ 1-100 మహారాజ్పేట్ విలేజ్, శంకర్ పల్లి మండలం, రంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మల్కాపూర్ విలేజ్, ప్లాట్ నెంబర్ 63, 150 గజాలు, సర్వే నెంబర్ 174/175 లో 58/2022 ఈ డాక్యుమెంట్ పోయినది.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



గ్రామాలలో క్లస్టర్లను పరిశీలిస్తున్న జిల్లా అడిషనల్ కలెక్టర్ సుధీర్

## అభ్యర్థుల నామినేషన్ పత్రాలను పరిశీలించాలి

### జిల్లా అడిషనల్ కలెక్టర్ సుధీర్

**చౌడపూర్ డిసెంబరు 4 ప్రభాతవార్త :** పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా సర్పంచ్ వార్డు మెంబర్ల నామినేషన్ పత్రాలను సరైన విధంగా పరిశీలించాలని, తప్పులు లేకుండా వివరాలను నమోదు చేసుకోవాలని నామినేషన్ల స్వీకరిస్తున్న క్లస్టర్ల అధికారులకు జిల్లా అడిషనల్ కలెక్టర్ సుధీర్ సూచించారు. గురువారం చౌడాపూర్ మండల పరిధిలోని చౌడపూర్ , మందిపల్ గ్రామాలలో క్లస్టర్లను ఆయన పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.. నామినేషన్ ల ప్రక్రియకు శుక్రవారం చివరి తేదీ అయినందున అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, గొడవలకు తావివ్వకుండా అదనపు బలగాలను ఏర్పాటు చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ సుదీర్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

# శ్రీవారి ఆలయంలో కృతిక దీపోత్సవం



కృతిక దీపోత్సవాన్ని వెలిగిస్తున్న అర్చకులు



కృతిక దీపోత్సవంలో పాల్గొన్న మహిళా భక్తులు



దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

**కొడంగల్, డిసెంబరు 4 ప్రభాతవార్త :** పేదల పెన్నిధిగా పేరుగాంచి రెండవ తిరుపతిగా వెలుగొందుతున్న కొడంగల్ శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో కృతిక దీపోత్సవం సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు.గురువారం దేవాలయంలో కార్తీక దీపోత్సవం ఘనంగా నిర్వహించారు.ముందుగా ఆస్థాన మండపంలో దీపాలకు సంప్రోక్షణ,పుణ్యాహవచనం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం దేవాలయంలో ఉన్న అన్ని ఉప ఆలయాల్లో (శ్రీవేంకటేశ్వర స్వామి ,శ్రీదేవి,భూదేవి,ఆశ్వార్లు,శ్రీవైఖానస స్వామి,శ్రీఅన్నపూర్ణదేవి ,శ్రీగరుడ్మంతుడు,శ్రీఅంజనేయస్వామి,యాగశాల,నవగ్రహాలు,శ్రీ వరహస్వామి)లతో పాటు ఆలయ గోపురాలకు,ధ్వజస్తంభంకీ ఆలయంలో పూజలు నిర్వహించి దీపాలను వెలగించారు.అనంతరం శ్రీవరహాస్వామి ఆలయం ముందు వరిగడ్డితో చేసిన గుడిసెను కాల్చి వేశారు.తిరుమలలో జరిగే విధంగా కొడంగల్ శ్రీవేంకటేశ్వరస్వామివారి దేవాలయంలో కృతిక(కార్తీక) దీపోత్సవం నిర్వహిండచం విశేషం.ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు,ధర్మకర్తలు,భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్పస్వామి మహా పడిపూజ

**తాండూరు, డిసెంబరు 4, ప్రభాతవార్త :** తాండూరు పట్టణంలోని శ్రీశ్రీశ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆయ్యప్పస్వామి మహా పడిపూజ గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో మాజీ మంత్రి, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొని అయ్యప్పస్వామి మహా పడిపూజ నిర్వహించారు. చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి, సతీమణి మాజీ జెడ్పి చైర్‌పర్సన్ సునితారెడ్డి దంపతులు కుమారుడు పట్నం రినీష్‌రెడ్డి చేత మహా పడిపూజ నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో వేల సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు, నేతలు, పాల్గొన్నారు. ఆయ్యప్ప స్వాములు ఆలపించిన అయ్యప్ప భక్తి గీతాలతో ఆలయం మార్మోగింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ ఏకధాటిగా పడిపూజ సాగింది. అనంతరం పూజా కార్యక్రమానికి హాజరైన భక్తులకు, స్వాములకు ప్రసాద వితరణ చేశారు. ఈ పూజా కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు ధారాసింగ్, టిపిసిసి ప్రచార కమిటి సమన్వయ కర్త కరణం పురుషోత్తంరావు, జిల్లా గ్రథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజుగౌడ్, డిసిసిబి మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, మాజీ జెడ్పిటిసి మల్కాడ్ రాకేష్ ముదిరాజ్, రవిగౌడ్, సిద్రాల శ్రీనివాస్, నేతలు వడ్డె శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, కోయిర్ శ్రీనివాస్ యాదవ్, మాణిక్‌రెడ్డి, డాక్టర్ సంపత్‌కుమార్, జనార్దన్‌రెడ్డి, రవీందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వనాథ్‌గౌడ్, తాటికొండ స్వప్న, మాజీ కౌన్సిలర్లు పరిమళ, శోభారాణి, అనురాద, పుల్ల నర్మదాదేవి అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.



పూజా కార్యక్రమంలో పాల్గొన్న చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి



ఏకగ్రీవమైన సర్పంచులను అభినందించిన ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

## నియోజకవర్గంలో 26 పంచాయతీలు ఏకగ్రీవం

-- ఏకగ్రీవమైన సర్పంచులను అభినందించిన ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

**తాండూరు, డిసెంబరు 4, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గంలో మొదటి దశలో జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవాల జాతర కొనసాగుతుంది. నియోజకవర్గంలో 26 గ్రామపంచాయతీలు ఏకగ్రావమయ్యాయి. తాండూరు, బషీరాబాద్, పెద్దెముల్, యాలాల, కోట్‌పల్లి మండలాలలోని 26 గ్రామపంచాయతీల్లో సర్పంచ్, వార్డుసభ్యుల స్థానాలకు ఒక్కొక్క నామినేషన్ మాత్రమే వేయడంతో ఆ గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. తాండూరు మండలంలో మేజర్ గ్రామపంచాయతీ అయిన కరణ్‌కోట్‌తో పాటు చిట్టిగణాపూర్, రాంపూర్ మీది తండా, వీరారెడ్డిపల్లి, బిజ్వార్, యాలాల మండలంలో లక్ష్మీనారాయణపూర్, కిష్టాపూర్, సంగాయిగుట్ట తాండా, సంగెంకుర్దు, గాంగసాగర్, దేవుల తాండా, జక్కెపల్లి, పేర్కంపల్లి తాండా, బండమీదిపల్లి, రేళ్లగడ్డతాండా, సంగాయిపల్లి తాండా, పెద్దెముల్ మండలంలో రుద్రారం, చైతన్య నగర్, దుగ్గాపూర్, సిద్దన్న మడుగు తండా, బషీరాబాద్ మండలంలో మంతన్‌గౌడ్ తాండా, బాబునాయక్ తాండా, హంక్యానాయక్ తాండా, బాద్లాపూర్ తాండా, కోట్‌పల్లి మండలంలో తింగంపల్లి, బుగ్గాపూర్ గ్రామాలు ఏకగ్రీవమయ్యాయి. ఈ సందర్భంగా నియోజకవర్గంలో 26గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కావడం పట్ల ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సర్పంచ్, వార్డు సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## పూడూరులో కొనసాగుతున్న నామినేషన్ల స్వీకరణ

### మన్నెగూడ క్లస్టర్‌ను పరిశీలించిన జిల్లా ఎన్నికల పరిశీలకులు యాస్మిన్‌భాషా



పూడూరు మండలం చెన్‌గోముల్‌లో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామపత్రాలు అందజేసిన అనంతరం సర్పంచ్ అభ్యర్థి యాదగిరిగౌడ్ తదితరులు

**పూడూరు, డిసెంబరు 4, ప్రభాతవార్త :** గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా రెండవరోజు గురువారం పూడూరు మండలంలోని వివిధ క్లస్టర్ కేంద్రాలలో నామపత్రాల సమర్పణ కార్యక్రమం కొనసాగుతోంది.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల పరిశీలకులు యాస్మిన్‌భాషా మన్నెగూడ క్లస్టర్ కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు.మండలం పరిధిలో 32 గ్రామపంచాయతీలు ఉండగా, నామపత్రాల స్వీకరణకోసం మొత్తం 9క్లస్టర్లను అధికారయంత్రాంగం ఏర్పాటు చేయడంతో వాటిలో సౌకర్యాల గురించి సంబంధిత అధికారులును అడిగి తెలుసుకున్నారు.ఇది ఇలా ఉండగా ఆయా గ్రామ పంచాయతీలకు చెందిన సర్పంచ్ అభ్యర్థులు,వార్డుసభ్యుల అభ్యర్థులు తమ నామపత్రాలను గురువారం రిటర్నింగ్ అధికారులకు భారీఎత్తున అందజేశారు.చెన్‌గోముల్ క్లస్టర్‌లో చెన్‌గోముల్ సర్పంచ్ అభ్యర్థులుగా రయీస్ అహ్మద్‌ఖాన్,యాదగిరిగౌడ్,బురిగేరి శ్రీనివాస్‌రెడ్డి,అంగడి చిట్టంపల్లి క్లస్టర్‌లో రేగడి మామిడిపల్లి సర్పంచ్ అభ్యర్థిగా భూపతిరెడ్డి,మన్నెగూడ క్లస్టర్‌లో మన్నెగూడ సర్పంచ్ అభ్యర్థిగా దరక్షణ్ తమ్మన్నా,మీర్జాపూర్ సర్పంచ్ అభ్యర్థిగా కొనింటి సుజాతమల్లేశం తమ నామపత్రాలను రిటర్నింగ్ అధికారులకు సమర్పించారు.



గ్రామస్థులకు ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న కేశంపేట సిఐ నరహరి

## నిర్భయంగా ఓటు వేయండి

### కేశంపేట సిఐ నరహరి

ఎన్నికల సందర్భంగా గ్రామాలలో పోలీసు కవాతు

**కేశంపేట, డిసెంబరు 4, ప్రభాతవార్త :** ఎంతో విలువైన ఓటు హక్కును ప్రజాస్వామ్యబద్ధంగా ఓటును వినియోగించుకోవాలని కేశంపేట సిఐ నరహరి తెలిపారు.గురువారం మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా వివిధ గ్రామాలలో పోలీసులతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కును వినియోగించుకొని సరైన నాయకున్ని ఎన్నుకునే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని అవకాశాన్ని సద్వినియం చేసుకోవాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. గ్రామాలలో ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలను కోరారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజకుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



నామినేషన్లు స్వీకరిస్తున్న అధికారులు

## రెండవ రోజు ప్రశాంతంగా నామినేషన్లు

**యాచారం,డిసెంబరు 4, ప్రభాతవార్త :**

యాచారం మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీలలో సర్పంచుల వార్డు సభ్యుల నామినేషన్ రెండవ రోజు ప్రశాంత వాతావరణంలో జరిగాయి .ఎంపిడిఒ రాధ రాణి, ఎంపి ఒసిలత, సూపరింటెంట్ శైలజ, మండల ప్రత్యేక అధికారి, సిఐ నందీశ్వర్ రెడ్డి, యాచారం మండల అధికారులు, కార్యదర్శులు నియమ నిబంధనలతో పాల్గొన్నారు.

నామినేషన్ ఫారాలను నింపడంలో ఆయా గ్రామాల అభ్యర్థులు అర్థం కాక ఇబ్బందులకు గురి అయ్యారు. 15 పేజీల నామినేషన్ పత్రాలను నింపాలంటే పూర్తి అవగాహన గల వ్యక్తులకే సాధ్యమైతుంది. కావలసిన పత్రాలు జత చేయడంలో ఒక వ్యక్తికి రెండు మూడు గంటల సమయం పట్టింది. అధికారులు ఒక్కొకటికి రెండుసార్లు వారికి సలహాలు సూచనలు చేస్తూ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులు స్వీకరించారు. ప్రస్తుత బ్యాంకు ఖాతా తెరవడానికి పోటీదారులకు కష్టంగా మారింది. మూడే రోజుల సమయం ఉండడంతో దరఖాస్తులకు చేసుకున్న వారికి అర్థం కాక సతమతమయ్యారు. ఏదేమైనా యాచారం మండలంలో రెండో రోజు ప్రశాంత వాతావరణంలో నామినేషన్ దరఖాస్తులను నిశ్చింతంగా పరిశీలించి స్వీకరించారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**కొడంగల్,డిసెంబరు 4, ప్రభాతవార్త :**

రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా వస్తు ఢీకొన్న సంఘటనలో బుధవారం ఒకరు మృతిచెందగా గురువారం మరోకరు మృతి చెందారు.ఎస్సై సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం..హైద్రాబాద్,బిజాపూర్ జాతీయ రహదారిపై పురపాలక పరిధిలోని బూల్కాపూర్ స్టేజీ దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో కోస్గీ పట్టణానికి చెందిన మణికొండ చెన్నయ్య(25) బుధవారం సంఘటన స్థలంలోనే మృతిచెందగా గురువారం హైద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నర్సాపూర్ గ్రామానికి చెందిన దస్తప్ప మృతి చెందారు.దస్తప్ప భార్య రాములమ్మ పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు.దస్తప్ప మృతిపై ఆయన సోదరుడు లక్ష్మప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



బొమ్మరాసిపేట్ గ్రామ నాయకులు ఉత్తమ పోలీస్‌స్టేషన్‌గా శామీర్‌పేట పిఎస్ ఎంపిక కావటంతో సిఐ శ్రీనాథ్‌ను కలిసి సన్మానించిన దృశ్యం

## శామీర్‌పేట సిఐకు అభినందన

**శామీర్‌పేట, డిసెంబరు 4, ప్రభాతవార్త**

కేంద్ర హోంమంత్రిత్వశాఖ శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌కు ఉత్తమ పోలీస్‌స్టేషన్‌గా దేశంలో ఏడవ ర్యాంకును, తెలంగాణలో మొదటి ర్యాంకును ప్రకటించి ఎంపిక చేయటంతో శామీర్‌పేట సిఐ శ్రీనాథ్‌ను,సిబ్బందిని బొమ్మరాసిపేట్ గ్రామ నాయకులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. గురువారం శామీర్‌పేట మండలంలోని బొమ్మరాసిపేట్ గ్రామానికి చెందిన పలువురు నాయకులు, గ్రామ అధ్యక్షులు పంబలి అశోక్, నాయకులు అయ్యన్నగారి లక్ష్మారెడ్డిలు పాల్గొని శామీర్‌పేట సిఐ శ్రీనాథ్‌ని, ఎస్‌ఐలను, సిబ్బందిని సన్మానించి అభినందనలు తెలియజేశారు. దేశంలో, తెలంగాణలోనూ శామీర్‌పేట ఉత్తమ పోలీస్‌స్టేషన్‌గా రాణించటం ఈ ప్రాంతానికి గర్వంగా ఉందని పలువురు అన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు నాయకులు ఈ.ఏసుదాసు, ఎన్.మనోహర్‌యాదవ్, ఆర్.గణేశ్, మామిడి ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

..శామీర్‌పేట సిఐ శ్రీనాథ్‌ను సన్మానించిన

మాలమహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య..

శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ దేశంలో, తెలంగాణ రాష్ట్రంలోనూ ఉత్తమ పోలీస్‌స్టేషన్‌గా ఎంపిక కావటంతో శామీర్‌పేట సిఐ శ్రీనాథ్‌ను,సిబ్బందిని జాతీయ మాలమహానాడు అధ్యక్షులు చెన్నయ్య సన్మానించి అభినందించారు. గురువారం శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌ను మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మోహన్‌కృష్ణ,పలువురు నాయకులతో కలిసి సందర్శించి శామీర్‌పేట సిఐ శ్రీనాథ్‌ను, సిబ్బందిని ఆయన అభినందించారు. శామీర్‌పేట ఉత్తమ పోలీస్‌స్టేషన్‌గా ఎంపిక కావటం, సంతోషంగ ఉందని కేంద్ర ప్రభుత్వం శామీర్‌పేట పోలీసులను మరింత ప్రోత్సహించటం సంతోషించదగ్గ విషయమన్నారు. ప్రజలకు సేవలు అందించటంలో పోలీసులు ముందుంటారని తమ విధి నిర్వాణలో ఉత్తమ సేవలు అందించటం ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు సీనియర్ నాయకులు వి.మురళి, బి.రాజు, నీరుడి బాలేశ్, బుర్క వెంకటేశ, బోయిని శివ, బోయిని రఘు, బాల్‌రాజ్, తదితరులు పాల్గొన్నారు.



శామీర్‌పేట సిఐ శ్రీనాథ్‌ను సన్మానించి జాతీయ మాలమహానాడు



## శేఖర్ మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

**షాద్‌నగర్, డిసెంబరు 4, ప్రభాతవార్త :** గ్రామపంచాయతీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ కార్యకర్త నామినేషన్ వేయడంతో అతని బెదిరింపులకు గురిచేసి అతడు చావుకు కారణమైన వారిపై వెంటనే ప్రభుత్వం చర్యలు చేపట్టాలని రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం శంషాబాద్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డిసిపి) రాజేష్ ను షాద్ నగర్ బిజెపి సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి అదేవిధంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందే శ్రీరాములు యాదవ్ తదితరులు డీసీపీని ప్రత్యేకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా డిసిపికి భారతీయ జనతా పార్టీ తరఫున వినతి పత్రాన్ని అందజేశారు. ఎన్నికల్లో స్వేచ్ఛ లేకుండా చేస్తూ బిజెపి కార్యకర్తలను కొందరు టార్గెట్ చేసి వారిని చావు వైపు వెళ్లేందుకు బలవంతం చేస్తున్నారని డిసిపి దృష్టికి తెచ్చారు. ఫరూక్ నగర్ మండలం కంసాన్ పల్లి గ్రామానికి చెందిన ఆవ శేఖర్ గ్రామంలో నాలుగో వార్డు బిజెపి మద్దతుదారుడిగా నామినేషన్ వేశారని, అయితే గ్రామానికి చెందిన కొందరు ఇతర పార్టీ నాయకులు అతని బెదిరించి బ్లాక్మెయిల్ చేసి అతని చావుకు కారణం అయ్యారని డిసిపి దృష్టికి తెచ్చారు. ఎన్నికల్లో స్వేచ్ఛాయుత వాతావరణం కల్పించకుండా కొంతమంది ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విధంగా ఎన్నికల్లో డబ్బు పలుకుబడి హోదా బెదిరింపులు ఆసరాగా చేసుకుని అమాయకులను టార్గెట్ చేస్తున్నారని పోలీసులు ఇలాంటి పరిస్థితులను గ్రహించి ఉక్కు పాదం మోపాలని వారు డిమాండ్ చేశారు. జరిగిన సంఘటన ఎంతో బాధాకరమైనదని శేఖర్ కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఉందని ఎందుకుగాను రైల్వే పోలీసుల నుండి వెంటనే పోలీసులు స్పందించి కేసును స్థానిక పోలీసులకు అప్పజెప్పేలా చర్యలు తీసుకోవాలని డీసీపీకి సూచించారు. శేఖర్ మృతికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకొని వారిని వెంటనే జైలుకు పంపాలని విచారణ పూర్తయ్య వరకు బెయిల్ రాకుండా చూడాలని అధికారికి సూచించినట్లు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో నిందితులు పోరు దాటిపోకుండా వారిని వెంటనే అదుపులోకి తీసుకోవాలని డిసిపిని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకుడు వంశీకృష్ణ, నందకిషోర్ అంజన్ కుమార్ గౌడ్ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పల్లుగట్టను ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతా

చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు బి. శ్రీనివాస్‌గౌడ్..

**చేవెళ్ల, డిసెంబరు 4, ప్రభాతవార్త :** చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య సహకారంతో పల్లుగట్టవార్డును అభివృద్ధిచేస్తానని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు బి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పల్లుగట్ట వార్డులో రూ.40లక్షలతో సిసి రోడ్డు పనులు, రూ. 5 లక్షలతో వీధి దీపాలను గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మున్సిపల్ వార్డులో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే కాలె యాదయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాల్గారి జనార్దన్ రెడ్డి గారి సహకారంతో పరిష్కరించి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని తెలిపారు వార్డులోని ప్రతి కాలనీలో అండర్ డ్రైనేజ్, సిసిన రోడ్డు పనులకు మరిన్ని నిధులు మంజూరు చేయించి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. గ్రామంలో ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకొస్తే ఎమ్మెల్యేతో నిధులు మంజూరు చేయిస్తామన్నారు. సిసి రోడ్డుకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు గ్రామస్తులంతా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ రామ్ రెడ్డి, వాసు దేవ్ రెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ బి బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ లు నడిపెల్లి నర్సింలు, మాజీ సర్పంచ్ బి నారాయణ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్గారి కార్తీక్ రెడ్డి, నారాయణ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ లు బుల్కాపురం నరసింహారెడ్డి, గుడెపు రంగారెడ్డి, దేవాలయ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, నాయకులు పుల్లగుర్లబుచ్చిరెడ్డి, మాల్గారి రవీందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కేశపల్లి శేఖర్ రెడ్డి, పందిరి రాఘవేందర్,నడిపెల్లి శ్రీశైలం,ళి వెంకట్ రెడ్డి, గంగిడి మధుసూదన్ రెడ్డి,కేశపల్లి నర్సింహా రెడ్డి, కేశపల్లి చంద్రశేఖర్ రెడ్డి, బందారు బాల్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## వీరశైవ లింగ బలిజ నూతన కార్యవర్గం ఎన్నిక

**నందిగామ, డిసెంబరు 4, ప్రభాతవార్త :** ఉమ్మడి నందిగామ ,కొత్తూరు మండలాల వీరశైవ లింగ బలిజ నూతన కమిటీని గురువారం వెంకమ్మగూడ మల్లికార్జున దేవాలయంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కమిటీలు అధ్యక్షులుగా చంద్ర శేఖర్ అప్ప, గౌరవ అధ్యక్షులు లు బసవలింగప్ప, ప్రధాన కార్యదర్శి చేగుప్రభులింగం, కోశాధికారి మహేష్ కుమార్, సలహాదారుడు చేగు విశ్వనాథం, సుధాకర్, కార్యదర్శి చేగు కార్తీక్, సిద్దు, సంయుక్త కార్యదర్శిగా లింగం తదితరులున్నారు.మహిళా కార్యవర్గం ఎన్నిమహిళా అధ్యక్షురాలు జయమ్మ, గౌరవ అధ్యక్షురాలు సువర్ణ, ఉపాధ్యక్షులు శివ జ్యోతి, ప్రధాన కార్యదర్శి ప్రభావతి, కోశాధికారి గౌరీ, కార్యదర్శులు మానస, సంయుక్త కార్యదర్శి వరలక్షి ్మ, దేవి, అరుణ, కార్యవర్గ సభ్యులు జ్యోతి, రమణి, జగదీశ్వరి తదితరులను ఎన్నుకున్నారు.

## మాజీ ఎమ్మెల్యేపై మాట్లాడే అర్హత మీకు ఉందా?

..బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు అనిల్ బాండ్

**తాండూరు, డిసెంబరు 4, ప్రభాతవార్త :** నిఖార్సైన కాంగ్రెస్ పార్టీ నాయకుల కడుపుకొట్టి పదవులు దొబ్బేసి అవకాశవాద రాజకీయలు చేస్తున్న బాల్‌రెడ్డి,సంగెం రవిగౌడ్‌కు మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిపై మాట్లాడే అర్హత ఉందా అని తాండూరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు అనిల్ బాండ్ సవాల్ విసిరారు.

ఈ సందర్భంగా అనిల్ బాండ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో పదవుల కోసమే పూటకు పార్టీ మారుతు ఊసరవెళ్ళుల దిక్కుమాలిన రాజకీయాలు చేస్తున్న మార్కెట్ కమిటి చైర్మెన్ బాల్‌రెడ్డి, డిసిసిబి వైస్ చైర్మెన్ సంగెం రవిగౌడ్‌కు రాజకీయ బతుకుదెరువు, పదవులు ఇచ్చిన బిఆర్ఎస్ పార్టీని విమర్శించే నైతిక హక్కులేదని అన్నారు. జిల్లాలో అతిపెద్ద కుంభకోణం చెన్నారం దగ్గర గల రైస్‌మిల్లుల్లో దాదాపు మూడు కోట్ల రూపాయిలు అవినీతికి పాల్పడినా ఇప్పటి వరకు కేసు ఎందుకు ముందుకు సాగడంలేదని అన్నారు. మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి విద్యార్థుల భవిష్యత్తు కోసం నర్సింగ్ కళాశాల, మెడికల్ కళాశాల, డిగ్రికళాశాలతో పాటు గురుకుల కళాశాలలను తీసుకొస్తే అట్టి కాలేజ్‌లను కొడంగల్‌కు తీసుకుపోయిన ఎమ్మెల్యే ఎందుకు మౌనంగా ఉన్నారో జవాబు చెప్పాలని అన్నారు.

# జిహెచ్ఎంసిలో విలీనమైన తూంకుంట మున్సిపాల్టీ

... సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించిన

..సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ అంజనేయులు

..మున్సిపల్ ఆఫీస్ రికార్డులు, చెక్కుబుక్కులు,ఎంబి రికార్డులు స్వాధీనం చేసుకున్న వైనం




తూంకుంట మున్సిపల్ సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించిన సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ అంజనేయులు, రికార్డులను స్వాధీనం చేసుకుని స్థానిక కమిషనర్ జ్యోతికి సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌గా నియామకపత్రాన్ని అందజేసిన దృశ్యం

**శామీర్‌పేట, డిసెంబరు 4, ప్రభాతవార్త**

జిహెచ్ఎంసిలో విలీనమైన తూంకుంట మున్సిపల్ సర్కిల్ కార్యాలయాన్ని సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ అంజనేయులు సందర్శించి ఆ మున్సిపల్ రికార్డులను, చెక్కుబుక్కులను,ఎంబి రికార్డు బుక్కులను స్వాధీనం చేసుకున్నారు. గురువారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ (సర్కిల్ కార్యాలయం) జిహెచ్ఎంసిలో విలీనం కావటం, సికింద్రాబాద్ జోనల్ పరిధిలోకి వెళ్లటం ఆ జిహెచ్ఎంసి ఉత్తర్వులు జారీ కావటంతో సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ అంజనేయులు విచ్చేసి తూంకుంట మున్సిపల్‌లోని రికార్డులను, ఎంబి రికార్డులను, చెక్‌బుక్కులను సంబంధిత రికార్డులను జిహెచ్ఎంసి పరిధిలోకి స్వాధీనం చేసుకున్నట్లు జోనల్ కమిషనర్ ఆంజనేయులు తెలిపారు. ఇక నుంచి జిహెచ్ఎంసి చట్టానికి లోబడి పాలన కొనసాగుతుందని ఆయన వివరించారు.

జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్ ఆదేశాల మేరకు తూంకుంట మున్సిపల్ కమిషనర్‌కు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎంఎన్ఆర్ జ్యోతిని నియమించటం జరిగిందని ఆయన తెలిపారు. ఇక జిహెచ్ఎంసి పరిధిలో, సికింద్రాబాద్ జోన్ పరిధిలో తూంకుంట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంగా పరిపాలన కొనసాగనుంది. డిప్యూటీ కమిషన్ జ్యోతి జోనల్ కమిషనర్ ఆంజనేయులుకు మున్సిపల్ రికార్డులను అప్పగించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు జోనల్ కమిషనర్ సిబ్బంది, మున్సిపల్ మేనేజర్ శ్రవణ్‌కుమార్, డిఇ సునీత, టిపిఓ శ్రీధర్, అధికారులు, సిబ్బంది, జిహెచ్ఎంసి సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

